అండమాన్, నికోబార్ దీవులను వేరు చేసే ఛానల్?

వివరణాత్మక సమాధానాలతో (అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)

1. **అంటార్కిటికాకు సంబంధించి కింది స్టేట్‌మెంట్లలో ఏది సరైనది?**
   1. అంటార్కిటికా ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఖండం
   2. మైత్రి, హిమాద్రి అంటార్కిటికాలోని భారతదేశ పరిశోధనా కేంద్రాలు
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
   ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1, 2 కాదు

సమాధానం: (ఎ) – స్టేట్‌మెంట్–1 సరైనది, స్టేట్‌మెంట్–2 సరైనది కాదు.

వివరణ:

అంటార్కిటికా

- అంటార్కిటికా ప్రపంచంలోని అత్యంత దక్షిణ ప్రాంతం, ఐదో అతిపెద్ద ఖండం. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన, పొడి, గాలులతో కూడిన, అత్యంత శీతలమైన, మంచుతో కూడిన ఖండం.
- భారతదేశం ప్రస్తుతం అంటార్కిటికాలో 'మైత్రి', 'భారతి' అనే రెండు పరిశోధనా కేంద్రాలను కలిగి ఉంది. 'దక్షిణ గంగోత్రి' ఇప్పుడు పనిచేయడం లేదు.

హిమాద్రి

- ఇది ఆర్కిటిక్‌లో గల భారతదేశ పరిశోధనా కేంద్రం.

2. **ఇటీవల వార్తల్లో కనిపించిన లాల్, ముర్సాన్ వంటి పదాలు వేటికి సంబంధించినవి?**
   ఎ) చేప రకాలు బి) అగ్నిపర్వత క్రేటర్స్
   సి) స్థానిక గాలులు డి) నీటి సేకరణ

సమాధానం: (బి)

వివరణ: అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ శాస్త్రవేత్తలు అంగారకుడిపై థార్సిస్ అగ్నిపర్వత ప్రాంతంలో మూడు కొత్త క్రేటర్లను (బిలాలను) కనుగొన్నారు.

- ఈ బిలాలకు పేర్లు పెట్టడానికి ఇంటర్నేషనల్ ఆస్ట్రోనామికల్ యూనియన్ (ఐఏయూ) వర్కింగ్ గ్రూప్ ఫర్ ప్లానెటరీ సిస్టమ్ నామకరణానికి (డబ్ల్యూజీపీఎస్ఎన్) 2024, జూన్ 5న ఆమోదం తెలిపింది.

అంగారక గ్రహంపై కొత్తగా కనుగొన్న బిలాల పేర్లు

లాల్ క్రేటర్

పేరు: ప్రొఫెసర్ దేవేంద్ర లాల్, ప్రముఖ భారతీయ భూ భౌతిక శాస్త్రవేత్త, పీఆర్ఎల్ మాజీ డైరెక్టర్ (1972–1983).

స్థానం, పరిమాణం: 65 కిలోమీటర్ల వెడల్పు గల బిలం –20.98వో, 209.34వో వద్ద కేంద్రీకృతమై ఉంది.

శాస్త్రీయ ప్రాముఖ్యత: థార్సిస్ అగ్నిపర్వత ప్రాంతంలో ఉన్న లాల్ క్రేటర్ ప్రాంతం పూర్తిగా లావాతో కప్పబడి ఉంది.

ముర్సాన్ క్రేటర్

పేరు: ముర్సాన్ ఉత్తరప్రదేశ్‌లోని ఒక పట్టణం.

ప్రదేశం, పరిమాణం: లాల్ క్రేటర్ తూర్పు అంచున ఉన్న సుమారు 10 కిలోమీటర్ల వెడల్పు గల బిలం.

హిల్సా క్రేటర్

పేరు: హిల్సా, బీహార్‌లోని ఒక పట్టణం.

ప్రదేశం, పరిమాణం: లాల్ క్రేటర్ పశ్చిమ అంచున ఉన్న సుమారు 10 కిలోమీటర్ల వెడల్పు గల బిలం.

అంగారకుడు

- అంగారక గ్రహం సూర్యుని నుంచి నాలుగో గ్రహం.
- **మారుపేరు:** ఇనుము (III) ఆక్సైడ్ ధూళితో కప్పబడిన నారింజ–ఎరుపు ఉపరితలం కారణంగా దీన్ని 'రెడ్ ప్లానెట్' అని పిలుస్తారు.

పరిమాణం: 6,779 కిలోమీటర్ల (4,212 మైళ్లు) వ్యాసంతో సౌర కుటుంబంలో రెండో అతిచిన్న గ్రహం.

ఉపగ్రహాలు: ఫోబోస్, డీమోస్.

- ఇంటర్నేషనల్ ఆస్ట్రోనామికల్ యూనియన్ (ఐఏయూ)
- ఐఏయూ అనేది ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రొఫెషనల్ ఆస్ట్రోనామికల్ కార్యకలాపాలను నియంత్రించే అత్యున్నత సంస్థ.

స్థాపన: 1919లో బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో

ప్రధాన కార్యాలయం: పారిస్ (ఫ్రాన్స్)

లక్ష్యం: అంతర్జాతీయ సహకారం ద్వారా ఖగోళ శాస్త్రాన్ని దాని అన్ని అంశాల్లో (పరిశోధన, కమ్యూనికేషన్, విద్య, అభివృద్ధితో సహా) ప్రోత్సహించడం, రక్షించడం.

- ఐఏయూలో 92 దేశాలకు సభ్యత్వం ఉండగా భారత్ సభ్య దేశంగా ఉంది.

3. **కింది దేశాలను పరిగణించండి.**
   1. పాకిస్థాన్ 2. థాయిలాండ్
   3. లావోస్ 4. అఫ్గానిస్థాన్ 5. మయన్మార్
   పై దేశాల్లో ఎన్ని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
   ఎ) రెండు బి) మూడు
   సి) నాలుగు డి) మొత్తం ఐదు

సమాధానం: (బి)

వివరణ: గోల్డెన్ ట్రయాంగిల్

- గోల్డెన్ ట్రయాంగిల్ అనేది ఆగ్నేయాసియాలోని ఒక ప్రాంతం. ఇది మయన్మార్, లావోస్, థాయ్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాలను ఆవరించి ఉంది. నల్లమందు, హెరాయిన్లను ఉత్పత్తి చేసే ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుల్లో ఇది ఒకటి. ఈ ప్రాంతంలో ఉత్పత్తి చేసిన నల్లమందులో ఎక్కువ భాగం హెరాయిన్‌గా శుద్ధి చేయబడి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు రవాణా అవుతుంది. గోల్డెన్ ట్రయాంగిల్ అనేక దశాబ్దాలుగా హెరాయిన్‌కు ప్రధాన వనరుగా ఉంది. ఈ ప్రాంతం నుంచి మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఒక ముఖ్యమైన సమస్యగా కొనసాగుతుంది.

గోల్డెన్ క్రెసెంట్

- గోల్డెన్ క్రెసెంట్ అనేది దక్షిణాసియాలో అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, ఇరాన్ భాగాలను కలిగి ఉన్న ప్రాంతం. ఇది ప్రపంచంలోని నల్లమందు అతిపెద్ద ఉత్పత్తిదారుల్లో ఒకటి. అఫ్గానిస్థాన్ ప్రపంచంలోనే నల్లమందు అతిపెద్ద ఉత్పత్తిదారు. గోల్డెన్ క్రెసెంట్‌లో ఉత్పత్తి చేసిన నల్లమందు కూడా హెరాయిన్‌గా శుద్ధి చేయబడి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు, ముఖ్యంగా యూరప్, ఉత్తర అమెరికాకు రవాణా చేస్తున్నారు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2023, జూలై 18న మాట్లాడుతూ భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో 'గోల్డెన్ ట్రయాంగిల్', 'గోల్డెన్ క్రెసెంట్' పదాలను 'డెత్ ట్రయాంగిల్', 'డెత్ క్రెసెంట్'లతో మార్పు చేసిందని చెప్పారు.
- UNODC వార్షిక ప్రపంచ డ్రగ్స్ నివేదిక (2024)

విడుదల చేసినది : యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (UNODC)

కీ హైలైట్స్

- 2022 వరకు దశాబ్దంలో నిషేధిత డ్రగ్స్ వాడుతున్న వారి సంఖ్య 292 మిలియన్లకు పెరిగింది.
- కెనడా, ఉరుగ్వే, USలోని 27 అధికార పరిధుల్లో గంజాయిని చట్టబద్ధం చేశారు.

ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతాలు

- ట్రిపుల్ ఫ్రాంటియర్ ఏరియా (అర్జెంటీనా, బ్రెజిల్, పరాగ్వే), గోల్డెన్ ట్రయాంగిల్ (లావోస్, మయన్మార్, థాయ్‌లాండ్.

ప్రపంచ మాదకద్రవ్యాల రోజు: మాదకద్రవ్యాల రహిత ప్రపంచాన్ని సాధించడంలో చర్యను పెంచడానికి జూన్ 26న UN నిర్వహించింది.

- UNODC 1997లో స్థాపించిన UN ఏజెన్సీ.
- భారతదేశ నాషా ముక్త్ భారత్ అభియాన్ (NMBA) – సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా ప్రారంభమైంది.

4. **బంగ్లాదేశ్‌తో సరిహద్దును పంచుకుంటున్న భారత్‌లోని రాష్ట్రాలు?**
   1. అసోం 2. మేఘాలయ
   3. త్రిపుర 4. మణిపూర్
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
   ఎ) 1, 2, 3 బి) 2, 4
   సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

సమాధానం: (ఎ)

వివరణ: ఇండో–బంగ్లాదేశ్ సరిహద్దు

- భారతదేశానికి బంగ్లాదేశ్‌తో 4,097 కి.మీ సరిహద్దు ఉంది.
- 'ఇండో–బంగ్లాదేశ్ సరిహద్దు పశ్చిమ బెంగాల్ (2216.7 కి.మీ), అసోం (263 కి.మీ), మేఘాలయ (443 కి.మీ), త్రిపుర (856 కి.మీ), మిజోరం (318 కి.మీ) గుండా వెళుతుంది.
- మొత్తం సరిహద్దు నదీతీర ప్రాంతాలు, కొండలు, అరణ్యాలను కలిగి ఉంటుంది. ఎటువంటి సహజమైన అడ్డంకులు లేవు.

అదనపు సమాచారం

- షేక్ హసీనా బంగ్లాదేశ్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి నిరసనల కారణంగా భారతదేశానికి చేరుకున్నారు.

5. **కింది వాటిలో పశ్చిమ కనుమల్లో భాగమైన రాష్ట్రాలు ఏవి?**
   1. గుజరాత్ 2. మహారాష్ట్ర
   3. గోవా 4. కర్ణాటక
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
   ఎ) 1, 2, 3 బి) 1, 3
   సి) 2, 3, 4 డి) 1, 2, 3, 4

సమాధానం: (డి)

వివరణ: పశ్చిమ కనుమలు

- పశ్చిమ కనుమలు దేశంలోని పశ్చిమ తీరం వెంబడి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు 1,600 కి.మీ పొడవున్న పర్వత శ్రేణి.
- ఇది గుజరాత్, మహారాష్ట్ర, గోవా, తమిళనాడు, కర్ణాటక, కేరళ అనే ఆరు రాష్ట్రాలను కవర్ చేస్తుంది. దాదాపు 60 శాతం పర్వత శ్రేణులు కర్ణాటకలో ఉన్నాయి.

అదనపు సమాచారం

- పశ్చిమ కనుమల్లోని 56,825.7 చ.కి.మీ విస్తీర్ణాన్ని పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆరో సారి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.
- 'తపతి నదిని 'తాపీ', 'తాప్తి' అని కూడా అంటారు.
- 'తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే జలప్రవాహాన్ని 'నది' అని.. పడమటి దిక్కుగా ప్రవహించి అరేబియా సముద్రంలో కలిసేదాన్ని నదం అని సంస్కృతంలో అంటారు. ఆ అర్థంలో పశ్చిమాన అరేబియా సముద్రంలో కలిసే 'నర్మద', 'తపతి' నదులను నిజానికి 'నదులు' అనడం కంటే 'నదాలు' అనడం సమంజసం.

6. **అండమాన్, నికోబార్ దీవులకు సంబంధించి సరైనది/సరైనది?**
   1. ఎనిమిది డిగ్రీ ఛానల్ అండమాన్ దీవులను, నికోబార్ దీవుల నుంచి వేరు చేస్తుంది.
   2. రాజధాని నగరం పోర్ట్ బ్లెయిర్ ఉత్తర అండమాన్‌లో ఉంది.
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) 1, 2 కాదు

సమాధానం: (డి)

వివరణ: అండమాన్, నికోబార్ దీవులు

స్థానం: ఈ ద్వీపాలు బంగాళాఖాతంలో భారత ప్రధాన భూభాగానికి ఆగ్నేయంగా 1,300 కి.మీ దూరంలో ఉన్నాయి.

- ఇది 6వో 452 N నుంచి 13వో 412 N వరకు, 92వో 122 E నుంచి 93వో 572 E వరకు విస్తరించి ఉంటుంది.
- ఈ ద్వీప సమూహం 500 కంటే ఎక్కువ పెద్ద, చిన్న ద్వీపాలతో కూడి ఉంది. వీటిని రెండు విభిన్న ద్వీపాలుగా విభజించారు– అండమాన్ దీవులు, నికోబార్ దీవులు.
- టెన్ డిగ్రీ ఛానల్ ఉత్తరాన ఉన్న అండమాన్ దీవులను, దక్షిణాన ఉన్న నికోబార్ దీవులను వేరు చేస్తుంది.

అండమాన్ దీవులు

- ఈ దీవులు మూడు ప్రధాన ఉప సమూహాలుగా విభజించారు – ఉత్తర అండమాన్, మధ్య అండమాన్, దక్షిణ అండమాన్.
- అండమాన్ & నికోబార్ దీవుల రాజధాని నగరం పోర్ట్ బ్లెయిర్, దక్షిణ అండమాన్‌లో ఉంది.

7. **తుంగభద్ర నదికి సంబంధించి సరైనది/సరైనవి?**
   1. నది కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య సరిహద్దును ఏర్పరుస్తుంది
   2. ఇది తమిళనాడులోని కావేరీ నదిలో కలుస్తుంది
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) 1, 2 కాదు

సమాధానం: (ఎ)

వివరణ: తుంగభద్ర నది

మూలం: ఈ నదికి పశ్చిమ కనుమల్లో ఉద్భవించే తుంగ, భద్ర అనే రెండు ప్రవాహాల నుంచి దాని పేరు వచ్చింది.

ప్రవాహం: ఈ నది షిమోగా సమీపంలో రెండు ప్రవాహాల సంగమం తర్వాత దాదాపు 531 కి.మీల దూరం ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా నదిలో కలుస్తుంది.

- ఈ నదికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య సరిహద్దుగా ఉంది.

అదనపు సమాచారం

- ఇటీవల తుంగభద్ర నదికి అడ్డంగా నిర్మించిన రాతి కట్టడం డ్యామ్ 33 క్రెస్ట్ గేట్లలో ఒకటి కొట్టుకుపోవడంతో కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలో తుంగభద్ర డ్యామ్ దిగువన వరద హెచ్చరిక జారీ చేశారు.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

సీపెట్‌లో...

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, సైంటిఫిక్ అసిస్టెంట్
- **అర్హతలు:** వేర్వేరు పోస్టులకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి
- **దరఖాస్తు:** ఈ–మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** నవంబర్ 25
- **వెబ్‌సైట్:** https://www.cipet.gov.in

ఐఐసీటీలో...

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** టెక్నీషియన్
- **విభాగాలు:** మెకానికల్, ఫిట్టర్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, డ్రాఫ్ట్స్‌మెన్–సివిల్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 26
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in

ఎస్‌బీఐలో..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో స్పెషలిస్ట్ కేడర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 2
- **పోస్టులు:**జీఎం–డిప్యూటీ సీఐఎస్‌వో, డీజీఎం
- **విభాగాలు:** ఇన్సిడెంట్ రెస్పాన్స్, ఇన్‌ఫ్రా సెక్యూరిటీ అండ్ స్పెషల్ ప్రాజెక్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 12
- **వెబ్‌సైట్:** https://bank.sbi

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : చరిత్ర, టెట్ : సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

లైట్‌హౌస్ టూరిజం కాంక్లేవ్-2024 ఎక్కడ జరిగింది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **ప్రేజర్ ఇన్‌స్టిట్యూట్ ఎకనామిక్ ఫ్రీడమ్ ఆఫ్ ది వరల్డ్ నివేదిక ప్రకారం సింగపూర్‌ను అధిగమించి ప్రపంచంలోనే స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థగా తన బిరుదును తిరిగి పొందింది?**
   1) హాంగ్‌కాంగ్ 2) సిడ్నీ
   3) షాంఘై 4) బ్యాంకాక్
2. **భారత్‌లో ఇటీవల ఏది స్కామ్ సే బచో భద్రతా ప్రచారాన్ని ప్రారంభించింది?**
   1) అమెజాన్ 2) ఫ్లిప్‌కార్ట్
   3) మెటా 4) ఫాక్స్‌కాన్
3. **వార్తల్లో కనిపించిన కారకోరం వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రం/యూటీలో కలదు?**
   1) లడఖ్ 2) మధ్యప్రదేశ్
   3) రాజస్థాన్ 4) జమ్మూకశ్మీర్
4. **ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ దేశాలను గ్రే లిస్ట్‌లో ఉంచడానికి దాని ప్రమాణాలకు గణనీయమైన మార్పులను ప్రవేశపెట్టింది. దీని కార్యాలయం ఎక్కడ ఉంది?**
   1) హాంగ్‌కాంగ్ 2) పారిస్
   3) షాంఘై 4) కొలంబో
5. **పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం జిల్లా వెర్షన్ ఎన్ని ఆకాంక్షాత్మక జిల్లాల కోసం ప్రారంభించారు?**
   1) 25 2) 27 3) 31 4) 33
6. **487.60 కోట్ల రూపాయలకు కొత్త లైన్ ఆఫ్ క్రెడిట్ ఏ ప్రభుత్వానికి భారత్ ద్వారా విస్తరించారు?**
   1) ఇండోనేషియా 2) శ్రీలంక
   3) మారిషస్ 4) మయన్మార్
7. **ఇండో టర్కీ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ఏ నగరంలో ప్రారంభించారు?**
   1) చెన్నై 2) హైదరాబాద్
   3) ముంబయి 4) జైపూర్
8. **మహిళల భద్రత కోసం ఏ రాష్ట్రం దటియా జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలో పింక్ అలారాలను ఏర్పాటు చేసింది?**
   1) పశ్చిమ బెంగాల్ 2) మణిపూర్
   3) తెలంగాణ 4) మధ్యప్రదేశ్
9. **విపత్తు ప్రమాద తగ్గింపుపై 2024 ఆసియా–పసిఫిక్ మంత్రుల సమావేశం అక్టోబర్‌లో ఎక్కడ జరిగింది?**
   1) మనీలా 2) టోక్యో
   3) కాఠ్మండు 4) న్యూఢిల్లీ
10. **ఉద్యోగులు, పెన్షనర్ల డియర్‌నెస్ అలవెన్స్, డియర్‌నెస్ రిలీఫ్ అదనపు వాయిదాను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. అక్టోబర్‌లో బేసిక్ పే/పెన్షన్‌లో ప్రస్తుతం ఉన్న 50శాతం రేటు కంటే డీఏ/డీఆర్ ఎంత శాతం పెరిగింది?**
    1) 1 శాతం 2) 2 శాతం
    3) 3 శాతం 4) 4 శాతం

11. **దేశంలోని మొదటి ఎయిర్‌పోర్ట్ ఆధారిత సెల్ఫ్ పవర్డ్ ఇండోర్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సదుపాయాన్ని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి జితేందర్ సింగ్ ఏ విమానాశ్రయంలో ఆవిష్కరించారు?**
    1) ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, ఢిల్లీ
    2) కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, బెంగళూరు
    3) తిరువనంతపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ తిరువనంతపురం
    4) మంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, మంగళూరు
12. **నీతి ఆయోగ్ న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ మిథనాల్ సెమినార్, ఎక్స్ షోను ఏ సంస్థ సహకారంతో నిర్వహించింది?**
    1) India Methanol Economy coalition
    2) Methanol institute of UK
    3) Methanol institute of USA
    4) Methanol institute of Russia
13. **మైయా సమ్మాన్ యోజన కింద ఆర్థిక సాయాన్ని పెంచే ప్రతిపాదనను ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది?**
    1) మహారాష్ట్ర 2) జార్ఖండ్
    3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు
14. **పౌరసత్వ చట్టంలోని ఏ సెక్షన్ రాజ్యాంగ చెల్లుబాటును సుప్రీంకోర్టు 4:1 మెజారిటీ తీర్పు ద్వారా సమర్థించింది?**
    1) 5A 2) 6A 3) 7A 4) 8A
15. **డబ్ల్యూ ఆర్ చెస్ మాస్టర్స్ టైటిల్ 2024ను కైవసం చేసుకున్న భారత గ్రాండ్ మాస్టర్?**
    1) గుకేశ్ 2) అర్జున్
    3) ప్రగ్యా 4) హారిక

సమాధానాలు			
1. 1	2. 3	3. 1	4. 2
5. 2	6. 3	7. 2	8. 4
9. 1	10. 3	11. 3	12. 3
13. 2	14. 2	15. 2	

1. **పపువా న్యూగినియాకు హిమోడయాలసిస్ యంత్రాలు, లెబనాన్‌కు వైద్య సామగ్రి ఏ దేశం పంపింది?**
   1) జపాన్ 2) ఇండియా
   3) చైనా 4) యూఎస్ఏ
2. **బాబినా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో భారత సైన్యంతో ఏ యూనిట్ ఎక్సర్‌సైజ్ స్వావ్లాంబస్ శక్తిని నిర్వహిస్తుంది?**
   1) Northern command
   2) Southern command
   3) Northeast command
   4) Eastern command
3. **జాతీయ మహిళా కమిషన్ చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
   1) రేఖా శర్మ 2) స్మృతి ఇరానీ
   3) విజయకిశోర్ రహత్కర్
   4) నిర్మలా
4. **లైట్‌హౌస్ టూరిజం కాంక్లేవ్ 2024 ఎక్కడ జరిగింది?**
   1) పూరి 2) చెన్నై
   3) ముంబయి 4) కోల్‌కతా
5. **పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?**
   1) అక్టోబర్ 18 2) అక్టోబర్ 19
   3) అక్టోబర్ 20 4) అక్టోబర్ 21
6. **తీవ్రమైన తుఫాన్ 'దానా' సంభావ్య ప్రభావం కోసం ఏ రాష్ట్రం సిద్ధమవుతుంది?**
   1) గుజరాత్ 2) ఒడిశా
   3) గోవా 4) ఏపీ
7. **ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికైన ప్రొఫెసర్ పేరు?**
   1) నీలకంఠ 2) ముకేశ్ గౌడ్
   3) నిలేశ్ వర్మ 4) శుభా టోలె
8. **న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో కర్మయోగి సప్తాను ప్రధాని మోదీ ఎప్పుడు ప్రారంభించారు?**
   1) అక్టోబర్ 19 2) అక్టోబర్ 20
   3) అక్టోబర్ 21 4) అక్టోబర్ 22
9. **ఇటీవల ఉత్తర అట్లాంటిక్‌లో అతిపెద్ద రక్షిత సముద్ర ప్రాంతాన్ని సృష్టించడం పోర్చుగల్‌లోని ఏ ప్రాంతీయ అసెంబ్లీ ఆమోదించింది?**
    1) Formigas Islands
    2) Santa maria Islands
    3) Azores Islands
    4) Graciosa Islands
10. **ప్రపంచ మానవతా నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ప్రఖ్యాత మానతావాది, ఆధ్యాత్మిక నాయకుడైన మోహన్ జీని ఏ దేశంలో జరిగిన 9వ కాన్షియస్ కంపెనీల అవార్డుల్లో సత్కరించారు?**
    1) దక్షిణాఫ్రికా 2) యూఏఈ
    3) రష్యా 4) యూకే
11. **కార్మికుల కదలికను సులభతరం చేయడానికి భారతదేశం ఏ దేశ కార్మికుల చలనశీలత, నైపుణ్యం గుర్తింపు కోసం ఒప్పందంపై సంతకం చేశాయి?**
    1) రష్యా 2) దక్షిణాఫ్రికా
    3) ఆస్ట్రేలియా 4) జర్మనీ
12. **2024, అక్టోబర్‌లో ఏ ఐఐటీ తన మొదటి అంతర్జాతీయ ప్రధాన కేంద్రాన్ని ప్రారంభించింది?**
    1) ఐఐటీ కాన్పూర్
    2) ఐఐటీ ఢిల్లీ
    3) ఐఐటీ మద్రాస్
    4) ఐఐటీ గువాహటి
13. **ప్రధాని మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ఎన్ని రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు?**
    1) రూ.5,700 కోట్లు
    2) రూ.6,700 కోట్లు
    3) రూ.7,700 కోట్లు
    4) రూ.8,700 కోట్లు
14. **సివిల్ సర్వెంట్ల వ్యక్తిగత, సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో కర్మయోగి సప్తా నేషనల్ లెర్నింగ్ వీక్ ప్రారంభించారు?**
    1) మోదీ 2) రాజ్‌నాథ్ సింగ్
    3) నిర్మల 4) అమిత్ షా
15. **ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ అసెంబ్లీ ఏడో సెషన్ నవంబర్ 3–6 వరకు నిర్వహించిన దేశం?**
    1) ఫ్రాన్స్ 2) ఇండియా
    3) రష్యా 4) ఇటలీ
16. **ఇండియన్ కోస్ట్‌గార్డ్ గుజరాత్, డామన్ డయ్యూ, గోవా, మహారాష్ట్రను కవర్ చేస్తూ అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహించిన సముద్రతీర ప్రాంత వ్యాయామం పేరు?**
    1) సాగర్ కవచ్
    2) సాగర్ పరాక్రమ్
    3) సాగర్ ముక్తి
    4) సాగర్ అభియాన్
17. **2023 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక జాతీయ కిశోర్ కుమార్ అవార్డు అందుకున్న దర్శకుడు?**
    1) రాజ్‌కుమార్ హిరాని
    2) ఎస్.ఎస్. రాజమౌళి
    3) దీపక్ 4) ఎస్. శంకర్
18. **ప్రపంచంలోనే అత్యంత స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థ 2024 టైటిల్ సొంతం చేసుకున్న దేశం?**
    1) సింగపూర్ 2) మలేషియా
    3) హాంగ్‌కాంగ్ 4) జపాన్

సమాధానాలు			
1. 2	2. 2	3. 3	4. 1
5. 4	6. 2	7. 4	8. 1
9. 3	10. 1	11. 4	12. 4
13. 2	14. 1	15. 2	16. 1
17. 1	18. 3		

1. **27వ ఆల్ ఇండియా ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ముగిసింది. మొత్తం 174 పతకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం?**
   1) కేరళ 2) తమిళనాడు
   3) కర్ణాటక 4) ఛత్తీస్‌గఢ్
2. **2024, అక్టోబర్‌లో పాట్రిక్ జె.మెక్‌గవర్న్ అవార్డుతో ఇండియా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఎవరికి లభించింది?**
   1) నారాయణ మూర్తి
   2) శాంతను
   3) శివ్ నాడార్ 4) అభినవ్
3. **నాలుగు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, రెండు మైక్రోఫైనాన్స్ సంస్థలు రుణాలను మంజూరు, పంపిణీ చేయకుండా ఏ సంస్థ నిరోధిస్తుంది?**
   1) Ministry of finance
   2) RBI
   3) SEBI 4) NABARD
4. **స్థానికులకు భూమిపై హక్కులు కల్పించే లక్ష్యంతో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వశర్మ మిషన్ బసుంధర 3.0ని ఏ తేదీన ప్రారంభించారు?**
   1) 2019, సెప్టెంబర్ 5
   2) 2020, డిసెంబర్ 7
   3) 2021, అక్టోబర్ 2
   4) 2022, జనవరి 26
5. **ఏ ఉద్యానవన ఉత్పత్తుల మధ్య అసమానతను తగ్గించడానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది?**
   1) Farm gate prices and Retail price
   2) Retail price and Subsidized price
   3) wholesale price and Retail price
   4) None of the above
6. **ఐదో జాతీయ నీటి అవార్డుల్లో (2023) భాగంగా రాష్ట్రపతి ముర్ము న్యూఢిల్లీలో ఏ రాష్ట్రానికి మొదటి బహుమతి అందజేశారు?**
   1) పుదుచ్చేరి 2) గుజరాత్
   3) ఒడిశా 4) ఉత్తరప్రదేశ్
7. **అక్టోబర్‌లో కింది క్రికెటర్లలో ఎవరు హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించారు?**
   1) నీతు డేవిడ్
   2) జేమ్స్ అండర్సన్
   3) ఏబీ డివిలియర్స్ 4) అలిస్టర్ కుక్
8. **అక్టోబర్‌లో గ్రూప్ ఆఫ్ సెవెన్ (జీ–7) రక్షణ యంత్రాల మొదటి సమావేశం ఏ దేశంలో జరిగింది?**
   1) యూఎస్ఏ 2) ఫ్రాన్స్
   3) జర్మనీ 4) ఇటలీ
9. **ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు అధ్యక్షుడిగా నియమితులైనవారు?**
   1) మనోజ్‌కుమార్
   2) సౌరవ్ గంగూలీ
   3) సురేందర్ 4) జిందాల్
10. **ప్రబోవో సుబియాంటో ఇటీవల ఏ దేశ అధ్యక్ష